2796

(T) (P)
2796
Té

राष्ट्रीय अभिलेखागार पुस्तकालय
NATIONAL ARCHIVES LIBRARY
भारत सरकार
Government of India
नई दिल्ली
New Delhi

1596
1071

आह्वानांक Call No.

अवाप्ति सं० Acc. No. 2796

Telugu

Swatantra Garjana, Madras
Telugu
by Subrahmanya Sastri;
Andhrabani Press.
Bezwada;

స్వతంత్ర భారత వీరాభిమన్యులకోసం

చేసిన

# స్వతంత్రగర్జన



IMPERIAL RECORD DEPARTMENT
- OCT.

రచయిత:

కాంగ్రెస్ భారత నాటక కర్త

## వేదాంతం వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి,

మహారాజశ్రీ సమాజం, అరండల్ సత్రం, బెజవాడ.

వెల 0—1—0.

57

NATIONAL ARCHIVES LIBRARY
No 2796
Date 3-3-72
GOVT. OF INDIA

# స్వతంత్ర గర్జన.

అదిగో! చూడుడు! పూతఁబట్టి కసుగాయల్
పుట్టు లేమావి గు
న్నదరిఁ గట్టిన పైడికోట, వినుఁడన్నా
దానిలోనున్న తొ
మ్మిది వన్నెల్ రతనాల మేడపయి లక్ష్మీదేవి
సంసార సం
పదతోఁదూగు స్వతంత్రభారత సతీ
ప్రారబ్ధ మెట్లాయెనో.
కట్టుదిట్టాలచే ఘన శతఘ్నులకాగు
చుట్టు ప్రాకారాల పట్టువోయి
సింహ పంజాలచేఁజీల్చి గుండెలుతీయు
పహరా జమానుల బలముతగ్గి

ధనపుసంచులతోడ ధైర్యసాహసమిచ్చు
పెద్దషరాబుల పేరు తఱిగి
నాగేటిపాట్లచేఁ ద్యాగశీలము లిచ్చు
రైతురాజులు పెద్ద గోతినిబడి
కూటి మందరగిరి మోసి గోలనుడుపు
కూలి కూర్మావతారంబు కూలిపోయి
రవ్వల స్వతంత్రభారత రాజ్యలక్ష్మి
కంటి తడియారనిదియయ్యె కడకు నేఁడు.

నేఁటికి తాలుకర్గు కరణిన్ గురిపించిన
కన్నతల్లి క
న్నీటి కణాలనుంచి మహనీయ పరాక్రమ
సింహులెందఱో
ధాటిగఁ బుట్టుచున్ బ్రళయ తాండవ
గర్జన సేయుచున్ గటా!
తోటికుటుంబినీ మణులతో బలియైరి
స్వతంత్రభూమికిన్.

కిరిమినలుఘోర్సుచేఁ జెవులు గింగురు
లెత్తెడిమాడ్కిఁ బేల్చు కొ
న్ని మఱిఫిరంగి గుండ్లను గణించకదూకి
సివంగి గండ్ల వె
న్ని మెడలుతుంచి, భారతమనీష
విలాస కళాప్రపంచ వీ
ర మహిళయున్న ఘుమ్మమున రత్నపు
తోరణమట్లు గట్టెనో.
ఆ తెగఁబడ్డ సింహ నివహంబులపైఁ బసి
పట్టి మారణో
పాయములెల్లఁ బన్నుచుఁ దుపాకులు
పేల్చుచు వల్లకాటిగాఁ
జేయుచు వేటకాండ్రు పరిశీలన
జేయుచు కన్నతల్లి దీ
ర్ఘాయువుఁ దీయఁబోయిన భయంకర
మేదినివంకఁ జూడుడీ!

పట్టు పందిరిలోని చిట్టిదంపతులపైఁ
బెడుగు కైదువులఁ గుప్పించినారు
నిండు గర్భములోని పిండమువడానట్లు
నింతుల పడఁద్రోసి యీడ్చినారు
యొక్కొక్క తల్లికై యేడ్చు కుర్రలనెల్ల
నడి యెడారులలోన విడిచినారు
పట్టుదలగ నీళ్ళు ముట్టని దిట్టల
బలిమికోలఁది మెడ నులిమినారు
కలియఁబడు గడుసులతాట నొలిచినారు
త్రోకఁద్రొక్కిన తాచులై లోకభీక
ర బడబాగ్ని ఖండములను గ్రక్కి గ్రక్కి
రోఁయుచున్నారు పేగులు తీయువారు.
ఏ నడిలోగిళ్ళలో నిప్పు కణికలు
ధారచే నింకఁ జల్లారలేదు
ఏగర్భగోళమ్ములో ద్రొల్లు పిండాలు
చెదరి భూస్థలినింకఁ జితుకలేదు

ఏకుర్రిలేడ్పులు నేటేట గాడ్పులై
తల్లి దక్కనవింకఁ దగ్గలేదు
ఏడొక్కలెండిన కోడెప్రాయపువాండ్రి
బిగిసి ప్రాణాలింక విడువలేదు
ఏ మహావజ్రకాయమ్ము లీ కసాయి
తీవ్ర ఖడ్గ ఖండనకింక తెగుటలేదు
ఏ ప్రతిధ్వనిచేత మహాప్రతిజ్ఞ
నిద్ర పట్టనీయుటలేదు రుద్రభువిని.

అంతటి ఘోరకృత్యముల కక్కట
మృత్యువునోటఁజిక్కి ది
గ్గంతుల గుండెపెట్లఁ బడుకై వడి
ఘోషిలుచున్న తల్లి ది
క్కంతయుఁ గాంచకుండ కలహించుట
పాడియె యొండొకళ్ళు? మీ
పంతము తల్లిప్రాణికయి వచ్చిన
దేమిర? భారతీయుఁడా.

కొనప్రాణమ్ముల నున్నతల్లి పయిచూడుక్కల్
పోక వ్యామోహా ది
ష్కాన కేడ్పించెడి ఆస్తిపాస్తులకయిన్
గోట్లాటకున్ లేచి పో
యిన మూర్ఖుల్ బలె; తిర్గుబాటు తగునా
హిందూ ముసల్మాన్ యశో
ధనులారా ! పొరుగింటి తుంటరుల
కంతా చుల్కనై పోదురా.
ధ్రువమును వీడి దుర్మదపుదుష్టచతుష్టయ
మెల్ల పంచ పాం
డవులను మున్ను కాఱడవులన్ నివసింపగ
జేసినట్లు హిం
దువులును దుర్మదాంధతను దుష్ట
చతుష్టయమై సహించ కి
ష్టవతలనుంచి పంచముల నక్కట
యెన్నివిధాలఁ ద్రొక్కిరే.

కంటఁబడకుండ కానలోఁ గష్టపడిన
పంచపాండవు లెవని స్మరించినారో
అట్టె యిఁక పంచములు హరి నాశ్రయించి
హరిజను లయినారని యెంచు డార్యులార.

పచ్చని కొంప పాడువడి పస్తులతోఁబడి
పోయి వీధిలో
వెచ్చని బాష్పవృష్టిఁ గురిపించిన భారత
మాత మూర్ఛచేఁ
జిచ్చులపిడ్గు లెన్నొపడి చిట్లిన గడ్డకుఁ
బ్రాణి పోయగా
వచ్చె మహాత్మ గాంధి; పరిపంథి
రథంబులు దారిఁబట్టగన్.

మల మల మాడు పొట్టకయి మానము
నిల్పెడి నూలుబట్టకై
కలయెజమాని బండి కల కాలము
లాగెడి బక్క యెద్దువై

నెలకొకమాటు తేఁ బడెడి నీదిన భత్యము
మ్రింగు కల్లుముం
తలఁ బడఁ గొట్టు గాంధి చరణమ్ములు
పట్టుము పేదబిడ్డడా.
లోకములో మఱెక్కడ బలుల్ ధనికుల్
ఘటియింపకుండగాఁ
బ్రాకటమైన ప్రాభవము రాటపు
చక్రముతోడఁ దీసి యే
కైకనియంతయై ప్రకృతి కంతకుఁ
జల్లని శోభఁ దెచ్చు దీ
క్షాకవచమ్ముఁ దొడ్గెనుమి గాంధి
మహాత్ముఁడు; నవ్వఁబోకుడీ.

కష్టకాలమ్ము గడుపు చర్ఖాను ద్రిప్పి
స్వీకరించిన కాంగ్రెస్ పతాకమన్న
గొప్ప గోవర్ధనగిరి నీగోపఁ డెత్తి
పిలుచు చున్నాడు లెమ్మోయి తెలుగుబిడ్డ.

సుభాస్ బాబునకు సమర్పించిన

# తెనుఁగు రవ్వలు.

---

ఎదయై ధేనువు పర్వులెత్తునపుడే
యే గిత్త లాఁబోతు ల
య్యది కన్పెట్టుచు దానివెంటఁబడి
యూరంతన్ బ్రకంపించు మా
డ్కి, దిశాంతాళి నియంతలీ జగతికై
డీకొన్న కాలంబులో
ముదియాఁబోతులకంటె ముందు వడిగాఁ
బోసాగె నీ కోడియే.

లెస్సగ సీమవేల్పు కుదళించెడి సత్తగలట్టి పట్టుచే
బుస్సలుగొట్టు గిత్తయిది; పొంగులు వెట్టెడి వీరరక్త స్రో
తస్సుల కెల్ల దిక్కయిన తర్జనభర్జన గర్జనాభ్రమై
బస్సనకుండు కైవడి, సెబాసు సుభా సనిపించవచ్చెనే.

ఏ గండుకోయిల రాగసుధాఝురి తియ్యని
యీచక్కనయ్యఁ గనెనో
ఏ లతాంతానంద డోలికాశుభ్రిమాత
పేరిమి నీబిడ్డఁ బెంచుకొనెనో
ఏ స్వతంత్రవిచక్షణా స్వరూపిణివాక్కు
తలచుటే తండ్రికి గలిపుకొనెనో
ఏ రాజ్యరమణీ విహార విశారదలెల్ల యీ
యనుంగువరాలనాయుని మృదు
పాదములు ముద్దుపెట్టుకో పరుగులెత్తునో;
మఱే భీకరారణ్యభూమి క్రూర
మృగనిరంకుశమత్తేభ బృందములకు
యీ సుభాసంకుశంబయి దూసుకొనెనో.
ఇఁక బెంగాలట పోతుసింగములకై యెంచఁగ
మహాజాతి కో
టూకటీతండటు గట్టినాఁడట;
ఘనుండొక్కండు లేఁడేమొ వీ

నికి నీడుగ మనగడ్డపై, గనుకనే
నేఁడాంధ్రపుత్రుండు వె
ల్తికి వచ్చెఁగదె; ఆంధ్రజాతికిఁక
ఖ్యాతిఁ దెచ్చు వాఁడెవ్వఁడో.

బెంగాలుసింగమై బ్రిటను గుండియలోన
దూసుకొనెడిబాకు బోసుగాదె
బానిసత్వపరత్వ బంధనమ్ములనెల్ల
కోసివేసెడిదిట్ట బోసుగాదె
బ్రహ్మచర్యముఁబూని బ్రహ్మాండమును నెత్తు
బాహుబలాఢ్యుఁడీ బోసుగాదె
భవితవ్యమున మనభారతావనికెల్ల
వాసివన్నెలుదెచ్చు బోసుగాదె

భరతమాత నోములపంట పండఁజేయు
ముద్దునగుమోములయ్య యీ బోసుగాదె
రాజకీయబాధితులకుఁ బ్రాణమిచ్చు
బాసగలవాఁడు నేటికీ బోసుగాదె.

ఎవ్వాని చిఱునవ్వు మువ్వలధ్వని కెల్ల
కోడెదూడలు పాలు కుడువమఱచు

ఎవ్వాని సన్నని యీలపాటల కెల్ల
పాడియావులు గుమ్మపాలనిచ్చు

ఎవ్వాని చల్లని యీక్షణమ్ముల కెల్ల
ప్రకృతికాంత సుకుమారత్వమరయు

ఎవ్వాని చేతిలో నవ్వాయిచువ్వకు
పృథ్వీతలమ్ము గంపించుచుండు

అతడు భావిభారత జీవితాటవీ మహా
ప్రతాపసింహ కిశోర హార హీర
వజ్రకవచమ్ము కైవడి పరిఢవిల్లు
వాసివన్నె కెక్క సుభాసుబోసితండె.

# సంక్రాంతి

క్రొంబసిఁడి వరికంకులు కళ్ళమున వేసి
కూర్చుబంతులతోడ నూర్చినూర్చి
రకరకాలైన కోళ్ళకుఁ గత్తులను గట్టి
శూరపౌరుషములఁ జూపిజూపి
పిల్ల గొబ్బిళ్ళలోఁ దల్లిగొబెమ్మఁ బెట్టి
జయహారతుల నెల్లఁ జదివిచదివి
రంజిల్లు క్రొంగ్రొత్త రంగుబొమ్మలు నిల్పి
క్రిమతోరణమ్ములఁ గట్టి గట్టి
సకల సౌందర్య విద్యారసాలసాల
మధురమురళీపికస్వన మహిమతోడ
తంతివార్తగాబోమె సంక్రాంతిలక్ష్మి
నవయుగ ప్రఫుల్లనయన భవనమునకు.

వినుమో నూత్నయుగాల యామృతకళా
విజ్ఞాన దేదీప్య మా
న నియంతృత్వవికాసినీ! తెలిసెనా
నాపేరు ? సంక్రాంతి ల
క్ష్మిని; నీకోసము నేను చేసిన వథా
క్రీడావిహారంబు ర
క్తిని గట్టింపఁగ తల్పు తెర్వుమిఁక
జ్యోతిఁ దెచ్చి నిల్పెట్టెదన్.
చిక్కఁని వీరర క్తమును జిమ్మెడి కూతకు
వచ్చి గొప్ప పే
రెక్కఁన కోడిపుంజులు మఱెన్ని తెగించి
బిగించి నడ్మ లా
యుక్కుఁకటారి కత్తులకు నూపిరి
తిత్తుల నిచ్చి దమ్ములో
నక్కఁట నిన్ను గూర్చి బలియైనవె నూత్న
యుగంబ ! చూడవే.

కమ్మని పూలగుత్తినిడి కమ్మని కుంకుమ
బొట్టుబెట్టి క
ట్నమ్ములఁ గట్టబెట్టి చరణమ్ములఁ
బట్టి మఱెట్లు పిల్లగొ
బ్బెమ్మలు తల్లి గొబ్బెమను బెక్కు
విధమ్ములఁగొల్చి నేఁటికే
ఆమ్ములువడ్డ కష్టమున రోసెనొ
గాంచవె నూత్న కాలమా.
ఎంతో చక్కని క్రొత్త బొమ్మలట
నేఁడెంతెంత హూందాలతో
నింతింతై చతురబ్ధివేష్టిత జగ
ద్ధేమాద్రి పీఠంబుపై
సంతోషంబున నెక్కెనో గనవె!
యెంచఁగ బిండివో పేడవో
సొంతంబింకను తేలుదాఁక వినుతించఁగ
బోకె ఓకాలమా.

దానకళా పరివీణతకు ధారుణిపైన
సువర్ణ హస్తఘం
టానిపుణైక శోభిత దృఢవ్రతు
లైన సహోదరాళి సా
తానులఁ జేసి నెత్తిపయిఁ దామరిపు
టకుయుపాత్రిఁ బెట్టి బి
చ్చానికిఁ బంపు బొమ్మలను చల్లని
కాలము! సాగనంపుమా.

18

ANDHRA VANI PRESS
BEZWADA